# వైరా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సారంగపాణి

**వైరా, జనవరి 28 (జనంసాక్షి)**
వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణి బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన ఖమ్మంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్తు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు.రాష్ట్రవ్యాప్తంగా పలువురు డీఎస్పీల బదిలీల్లో భాగంగా, వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణిని నియమిస్తూ డీజీపీ శివధర్ రెడ్డి ఇటీవల ఉత్తర్వులు జారీ చేయగా, వాటి మేరకు ఆయన బుధవారం రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు సారంగపాణికి అభినందనలు తెలిపారు.జిల్లాకు సుపరిచితుడైన సారంగపాణి, తన మొదటి పోస్టింగ్ నుంచి నేటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ కీలక ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్నన పొందారు. ఖమ్మం త్రీ టౌన్, టూ టౌన్‌లతో పాటు ఇతర ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేసిన అధికారిగా గుర్తింపు పొందారు. ప్రత్యేకంగా భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన సమయంలో, ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీతారామ కళ్యాణం, వైకుంఠ ఏకాదశి, గోదావరి పుష్కరాలు వంటి మహత్తర కార్యక్రమాల్లో లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించి, భక్తుల ప్రశంసలతో పాటు ఉన్నతాధికారుల అభినందనలు అందుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సారంగపాణి మీడియాతో మాట్లాడుతూ“నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ గారికి కృతజ్ఞతలు. వైరా పరిధిలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే పోలీసింగ్ అందిస్తాను”



అని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యం? విధులే ధ్యేయం క్రమశిక్షణ, నిబద్ధత, బాధ్యతతో కూడిన పోలీసు సేవే తన ఆశయమని చెబుతున్న సారంగపాణి, వైరా ఏసీపీగా కూడా ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తారనే నమ్మకం వ్యక్తమవుతోంది

## కల్లూరు లో పలుప్రైవేటు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామారావు



**కల్లూరు జనవరి 28 (జనంసాక్షి):**
కల్లూరు పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఆసుపత్రుల నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఆసుపత్రులు, ల్యాబ్ లకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా ఉండాలి అని సూచించారు. అర్హులైన వైద్యులు మాత్రమే వైద్యం చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని, ధరల పట్టికలు అగ్నిమాపక శాఖ, బయో మెడికల్ మేనేజ్మెంట్ వారి ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అని , నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ ఉన్నారు.

## రిబ్బన్ కట్ చేసి సిఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించినఎం పిడిఓ మహాలక్ష్మి

### వాలీబాల్ సర్వీస్ చేసి ఆటలను ప్రారంభించిన తాసిల్దార్ వీరభద్ర నాయక్

**పెనుబల్లి, జనవరి28(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్పు క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం పెనుబల్లి మండలం విఎం బంజర్ హై స్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులు పాటు జరిగే ఈ క్రీడా పోటీలను పెనుబల్లి ఎంపిడిఓ మహాలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వీరభద్ర నాయక్ వాలీబాల్ క్రీడలో సర్వీస్ బాల్ చేసి పోటీలను ప్రారంభించారు , కార్యక్రమంలో ఎంఈ ఓ మోహన్ రావు, విఎం బంజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య ప్రసాద్, పెనుబల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పాపా, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేక తొట్టి కాంతయ్య, వంగా నిరంజన్, హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ బండి రాము, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ

○ ఎగ్జిట్ పోల్ సర్వే అంచనాలు ఎప్పుడూ తప్పు కాలేదు
○ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్



**బూర్గంపహాడ్ జనవరి 28 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్వరాష్ట్ర సమరయోధ దిన పత్రిక ‘జనంసాక్షి’ 2026 సంవత్సర క్యాలెండర్ ను బుధవారం సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు ముివ్వా వెంకటేశ్వర రావు (లడ్డా) చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనంసాక్షి దినపత్రిక నిత్యం వాస్తవ కథనాలతో ప్రజాదరణ పొందిందని, ప్రజా సంక్షేమం కొరకు సమస్యలు వెలికితీయడంలో జనంసాక్షి దిన పత్రిక ముందంజలో ఉంటుందన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నిర్వహించిన సర్వేలో జనంసాక్షి సర్వే ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కొనకంచి బసంతి, బాలి కనకరత్నం, నవ్య శ్రీ, గౌరీ, హైమావతి, అశోక్, తిరుపతి ఏసోబు, సారపాక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొనకంచి శ్రీను తో పాటు జనంసాక్షి విలేఖరి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంక్షేమ వారోత్సవాల అవగాహన సదస్సు



**బూర్గంపహాడ్ జనవరి 28 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమ వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం జరిగిన అవగాహన సదస్సులో జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జంతువులు, మనుషుల మధ్య సమన్వయం, జంతువులు, కుక్కలు గాయపర్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాంటీ రాబీస్ టీకాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. రాజ్యాంగంలో మానవులతో పాటు జంతువులకు కూడా కొన్ని హక్కులు కల్పించబడ్డాయని గుర్తుచేశారు. వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు బాలకృష్ణ, రాజేందర్, జాతీయ మానవ జంతు హక్కుల సంస్థ ప్రతినిధి టి.గోవిందరెడ్డి, గణేష్, కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన లా & ఆర్డర్ అడిషనల్ డీసీపీ




**ఖమ్మం రూరల్, జనవరి 28:(జనంసాక్షి)**
ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా డఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు,. అఉఔ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.

# సమస్యలు పరిష్కరించండి

### సర్పంచ్ కు పరశురాం పరివార్ హిందూ సంస్థ వినతి పత్రం అందజేత

**బూర్గంపహాడ్ జనవరి 28 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక మేజర్ పంచాయతీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పరశురాం పరివార్ హిందూ సంస్థ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పేరున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు సారపాక మీదుగా భద్రాచలం వెళుతుంటారని అయితే బ్రిడ్జి మార్గంలో అపరిశుభ్ర వాతావరణం ఉండటంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తుందని ఆ వినతిలో పేర్కొన్నారు. కొందరు వ్యాపారులు చికెన్, చేపల వ్యర్థాలను, పనికిరాని చెత్తను ఆ ప్రాంతంలో పారవేయడంతో దుర్వాసనతో పాటు అపరిశుభ్ర వాతావరణం తలపిస్తుందని, రామయ్య దర్శనానికి వచ్చిపోయే భక్తులకు ఇక్కడ చాలా అసౌకర్యంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రధాన జాతీయ రహదారిపై పశువులు తిరుగుతుండటంతో ప్రమాదాలు కూడా



చోటుచేసుకుంటున్నాయని ఆ యజమానులకు నోటీసులు ఇచ్చి పశువులు రోడ్డుపై తిరగకుండా చూడాలని, అపరిశుభ్రంగా ఉన్న బ్రిడ్జి సమీప ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని, అలాగే పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంస్థ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని, గౌరవ సలహాదారు ప్రమీల, మండల సభ్యులు కారం హనుమంతు, ఇందు, లక్ష్మి, వరలక్ష్మి, నాగదేవి, ప్రియాంక ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

## సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో మొదటి రోజు 24 నామినేషన్లు




**సూర్యాపేట (జనంసాక్షి):** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. సూర్యాపేట జిల్లాలోని మొత్తం ఐదు మున్సిపాలిటీలలో మొదటి రోజు 24 నామినేషన్లు వచ్చాయి. సూర్యాపేట మున్సిపాలిటీలో 13, కోదాడ మున్సిపాలిటీలో 1, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 1, తిరుమలగిరి మున్సిపాలిటీలో 9 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.హుజూర్ నగర్ మున్సిపాలిటీలో నామినేషన్లు దాఖలు కాలేదు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ బుధవారం నుంచి ప్రారంభం కాగా నామినేషన్లు దాఖలు చేయడానికి ఈ నెల 30 వరకు అవకాశం కల్పించారు.31న నామినేషన్ల స్క్రూట్నీ , నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు అవకాశం కల్పించారు.ఫిబ్రవరి 11న పోలింగ్,13న కౌంటింగ్ నిర్వహించనున్నారు.ఫిబ్రవరి 16న చైర్మన్ ఎన్నిక ప్రక్రియను చేపట్టనున్నారు.

# భువనగిరి మండల బిఆర్ఎస్ సర్పంచ్‌ల ఫోరమ్ ప్రెస్ మీట్ అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి



**భువనగిరి, జనవరి 28(జనంసాక్షి)**
భువనగిరి మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ హెచ్ ఏం డి ఎ నిధులు 9 కోట్లు భువనగిరి మండలం రూరల్ గ్రామాల అభివృద్ధికి మంజూరు కావడం జరిగింది. ఇట్టి పనులకు సంబందించి భువనగిరి ఎమ్మెల్యే ఒకే కాంట్రాక్టర్ కు మొత్తం పనులను అప్పగించడమే కాకుండా అభివృద్ధి పనులకు సంబందించిన లొకేషన్స్ గుర్తించకుండా ఎస్టిమేషన్స్ లేకుండా గ్రామ సర్పంచ్ ను కనీసం సంప్రదించకుండా వారి ఇష్టారీతిన పనులు చేస్తున్నారని వారు తెలిపారు.అంతేకాకుండ గతంలో ఆన్ ఆర్ ఈ జి ఎస్ గ్రాంట్సతో అవసరం ఉన్న గ్రామాలలో మహిళా భవనాలను నిర్మిచడానికి పంచాయతీ తీర్మానలు తీసుకొని గుర్తిచడం జరిగిందని కానీ ఇప్పుడు పంచాయతీ ఎన్నికలలో ఏ గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ లు గెలిచారో ఆ గ్రామాలకే మహిళా భవనాలను కేటాయించడం జరిగిందని వారు ఆరోపించడం జరిగింది. గతంలో మా బి ఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ సర్పంచ్ లు ఉన్న గ్రామాలను కూడ అభివృద్ధి చేస్తూ అందరు సర్పంచ్ లను గౌరవిస్తూ ఒక మంచి సంప్రదాయాన్ని నియోజకవర్గం వ్యాప్తంగా కొనసాగించారాని గుర్తుచేశారు. ఇప్పటికైనా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు అధికారులు వారి పద్ధతి మార్చుకోవాలని లేనిచో మా హక్కుల కోసం మేము ఉద్యమిచ్చాక తప్పదని, మాకు ఉద్యమాలు కొత్త కాదని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ లో అతికం లక్ష్మి నారాయణ గౌడ్ , గోద శ్రీనివాస్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్ , నీల ఓంప్రకాష్ గౌడ్ , పడాల వెంకటేష్ ,నాగేల్లి రమేష్ గౌడ్ , కంకాల కిష్టయ్య , కొండూరి సత్యనారాయణ,కొమ్మగాని నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**రామన్నపేట, జనవరి 28 (జనంసాక్షి):** మండలంలోని సిరిపురం గ్రామపంచాయతీ ఆవరణలో హైదరాబాద్ బాచుపల్లి మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముదుదుడ్ల అనూష రమేష్ పంచాయతీ కార్యదర్శి ఎం జ్యోతి వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, పున్న వెంకటేశం, పగడాల లక్ష్మి, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**నూతనకల్ జనవరి 28( జనంసాక్షి)**
అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొన్న సంఘటన మండలంలోని బికుమళ్ల లో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం పాలేరు వాగు నుంచి బికుమళ్ళకు చెందిన మూడు ట్రాక్టర్లు, మద్దిరాల మండలం మామిళ్ళ మడవకు చెందిన ఒక ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### ఉత్తమ సేవలను అందించిన సుధీర్ కుమార్ ని సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేసిన కలెక్టర్



**భువనగిరి , జనవరి 28 (జనంసాక్షి)**
77 వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గతంలో పనిచేసి సంగారెడ్డి సర్కిల్ కు బదిలీపై వెళ్లిన సూపరిండెంట్ ఇంజనీర్ రాయురాల సుధీర్ కుమార్ యాదాద్రి భువనగిరి జిల్లాలో చేసిన సేవలను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు . నిబద్ధతతో పనిచేసి ఉత్తమమైన సేవలను అందించిన అధికారులను గుర్తించి ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందజేయడం చాలా గర్వించదగ్గ విషయమని పలువురు అభినందించారు .

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### హుజూర్ నగర్, ఆర్డీవో శ్రీనివాసులు

**నేరేడుచర్ల (జనంసాక్షి )**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని హుజూర్ నగర్, ఆర్డీవో శ్రీనివాసులు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం నామినేషన్ల స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.నేరేడుచర్ల మున్సిపాల్టీ లో టౌన్ హాల్ ఏర్పాటు చేసిన నామినేషన్ పక్రియను సందర్శించి వార్డుల వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్లను తిలకించారు.అభ్యర్థులు వచ్చే మార్గం,వెళ్లే మార్గం వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనలను పాటిస్తూ నామినేషన్లను స్వీకరించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని హుజూర్ నగర్ చరమందరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తాసిల్దార్ సైదులు, ఎస్ఐ రవీందర్ నాయక్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## సామాన్య మధ్య తరగతి ప్రజలకు భారంగా

# మారిన పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు

### ఉన్నట్టుండి అమాంతంగా పెరిగిన ధరలు

### ధరల పెరుగుదలను అదుపు చేయడంలో విఫలమైన అధికారులు

**పెనుబల్లి, జనవరి 28 (జనంసాక్షి)**
నిత్యవసర వస్తువుల ధరలు గత రెండు రోజులుగా వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. నిత్యవసర వస్తువుల నిల్వలు తగ్గిపోయాయని అందువల్లనే వస్తువులు ధరలు 35శాతం పైగా పెరిగాయి. అని వ్యాపార వర్గాలు వినియోగదారులను బురిడీ కొట్టిస్తున్నారు. ఒక్కసారి నూనె, పల్లీలు, పప్పు దినుసులు భారీగా పెరగడంతో వినియోగదారుల కు కొనుగోలు భారంగా మారింది. ప్రతి వస్తువుకి ధర విపరీతంగా పెరగటం, ధరను అదుపు చేయాల్సిన అధికారులు చేతులెత్తేయడం తో నిత్యవసర వస్తువుల ధరలు అడ్డు అదుపు లేకుండా విక్రయాలు జరుపుతున్నారు. ఫిబ్రవరి నెల మాసం ధరల్లో పెద్దగా మార్పు ఉండదని తరువాత నిత్యవసర వస్తువులు ధరలు క్రమ క్రమంగా తగ్గుముఖం పడతాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి, వంట నూనెలు పప్పు దినుసులు ఉన్నట్టు ఉండి 35 శాతానికి పైగా అమాంతంగా పెరిగిపోవడం వినియోగదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్నడూ లేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెరగడం పై ప్రభుత్వ పనితీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసర వస్తువుల నిలువలు తగ్గాయని హోల్ సేల్, రిటైల్ వ్యాపార వర్గాలు ప్రచారం చేసుకుంటూ నిత్యవసర వస్తువుల కొనుగోలు వ్యవహారంలో ప్రజలను మభ్యపెడుతు న్నారని ఆరోపణలు తీవ్రంగా వినవస్తున్నాయి. ప్రభుత్వం కల్పించుకొని తక్షణమే నిత్యవసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని


# యధావిధిగా అమలు చేయాలి

### ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య



**నూతనకల్ జనవరి 28(జనంసాక్షి)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని ఆ చట్టం పేరును మార్చ డాన్ని విరమించు కోవాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,విత్తన చట్టం ,విద్యుత్ సవరణ చట్టం లను రద్దు చేయాలని ఎంపీడీవో సునీత ఐఎఫ్ టి యు, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆ సంఘాల నాయకులు వినతి పత్రం బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాజ్యాంగంలోని వివిధ సెక్షన్ ల ప్రజల కోసం రూపొందించబడిన చట్టాలను ఒక్కొక్కటిని సవరిస్తూ పెట్టుబడుదారులకు, కార్పొరేట్ లకు అనుకూలంగా మారుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేద ప్రజలకు దూరం చేస్తుందని విమర్శించారు. దీనికి క్రమంగా కేటాయింపులు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బడ్జెట్ ను కేటాయించాలనడం దుర్మార్గం అన్నారు. విత్తన చట్టంలో నకిలీ లేదా నాశనం విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే సెక్షన్ లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. విత్తన ఉత్పత్తి రైతుల రక్షణకు ప్రత్యేక నిబంధనలు లేవని ఇది తీవ్రమైన లోపం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుండి పోరాటం చేసి సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చారని అన్నారు. ఈ చట్టాల రద్దు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు దగ్గుల మల్లయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సామా నర్సిరెడ్డి, ఎడమర్తి అంజయ్య, ముండ్ల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు ప్రతిభ చూపాలి..



కనగల్లు, జనవరి 28(జనం సాక్షి)
శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండల విద్యాధికారి వి .పద్మ అన్నారు. మండల స్థాయిఫిజికల్ సైన్స్ టాలెంట్ పరీక్షలు కనగల్ హైస్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు మోడల్ స్కూల్ చెందిన విద్యార్థి వి ఝాన్సీ ప్రథమ, చిన్న మాదారం పాఠశాలవిద్యార్థి సిహెచ్ వైష్ణవి ద్వితీయ బహుమతులు సాధించారు. సాధారణ విద్యతోపాటు సాంకేతిక విద్య కూడా విద్యార్థులకు ఎంతో ప్రాముఖ్యత నిస్తుందని పేర్కొన్నారు. దశరథ ట్రస్ట్ వారి సౌజన్యంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనగల్ హై స్కూల్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ కర్ణాకర్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా మార్కండేశ్వర స్వామి రథోత్సవం

○ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి
○49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఘన నిర్వహణ
○భక్తులతో కిటకిటలాడిన దేవాలయ ప్రాంగణం
○పట్టణ పురవీధుల్లో కన్నుల పండుగగా స్వామివారి ఊరేగింపు
○దేవస్థాన ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శాస్త్రోక్త కార్యక్రమాలు





**భూదాన్ పోచంపల్లి, జనవరి 28 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో రథాంగ హోమం, దిష్టికుంభం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి రథోత్సవం సందర్భంగా సీతవారి సేన ఆధ్వర్యంలో తాళమేల, మృదంగ వాయిద్యాల మధుర నాదాల మధ్య నిర్వహించిన కోలాట నృత్య ప్రదర్శనలు భక్తిరసాన్ని ఒలికిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పద్మశాలి చేనేత కార్మిక సంఘం సహకారంతో భద్రావతి భావనాఋషి స్వామివారి రథాన్ని పట్టణ పురవీధులలో కన్నుల పండుగగా ఊరేగించారు. పద్మశాలి యువజన సంఘం సౌజన్యంతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, నాయకులు కందాడి భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, దేవాలయ అధ్యక్షులు డాక్టర్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్టా చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రామచంద్రం, అటిపాముల నగేష్, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్టబత్తిని శిరీష, నాయకులు బత్తుల శ్రీశైలం, సిలువేరు బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకోవాలి

### సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట, జనవరి 28 (జనంసాక్షి):** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి దారుల సంస్థ (ఎఫ్ పి ఓ) సభ్యత్వ స్వీకరణ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ పాల్గొని గ్రామంలో మొట్ట మొదటి సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సభ్యత్వాల గురించి రైతులకు ఉన్న సందేహాలు తొలగించాలని అధికారులను కోరారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ప్రాథమిక సహకార సంఘం భవనాన్ని ఎరువుల కోసం ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, సి ఈ వో జంగారెడ్డి , సిబ్బంది, రైతులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్



**నూతనకల్ జనవరి 28 ( జనంసాక్షి)** మండల పరిధిలోని దర్శన పల్లి గ్రామంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్ పాండవుల లింగయ్య,తాగునీటి ఓ హెచ్ ఆర్ ట్యాంకు వద్ద ఇనుప మెట్లు దెబ్బతిని విరిగిపోవడం జరిగింది దెబ్బతిన్న మెట్లను తొలగించి కొత్త ఇనుపమెట్లను ఏర్పాటు చేసి ఓ హెచ్ ఆర్ ట్యాంకు లో పేరుకుపోయిన చెత్త మురికి నీ క్లోరిన్ తో శుభ్రం చేయించి క్రమం తప్పకుండా శు భ్రం చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందిని కోరారు నూతన సర్పంచి చేస్తున్న పనులకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గంట నరేష్, మౌనిక లక్ష్మారెడ్డి,వెంకటాచారి, వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో 5 నామినేషన్లు దాఖలు









**భువనగిరి, జనవరి 28 (జనంసాక్షి)** భువనగిరి మున్సిపాలిటీలో మొదటి రోజు నాలుగు నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలు చేసిన వాటిలో వార్డు నెంబర్ 13 కు బిజెపి ఒక సెట్ నామినేషన్ దాఖలు, 13వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక సెట్ నామినేషన్, వార్డు నెంబర్ 11 లో టిఆర్ఎస్ పార్టీ నుంచి రెండు నామినేషన్లు దాఖలు, వార్డు నెంబర్ 4కు ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. వార్డు నెంబర్ 28 కి ఒక సేట్టు నామినేషన్ లు దాఖలయ్యాయి.

## స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్



**రామన్నపేట, జనవరి 28 (జనంసాక్షి):** మండలంలోని పల్లివాడ మాజీ సర్పంచ్ కంకణాల నరసింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కంకణాల రంజిత్ రెడ్డి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్టేజి నిర్మాణం కోసం ముందుకు రావడం మంచి విషయమని గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ హర్షం వ్యక్తం చేసినారు. బుధవారం ప్రాథమిక పాఠశాలలో 1,50,000 వ్యయంతో నిర్మించనున్న స్టేజి నిర్మాణ పనులకు సర్పంచ్ భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంకణాల రంజిత్ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఒక చక్కని వేదిక నిర్మాణానికి ముందుకు రావడం చాలా అభినందనీయ విషయమని గ్రామ అభివృద్ధి తో పాటు విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. సుధారాణి ఉపాధ్యాయులు రఘురామారెడ్డి, మేడి. మధు, కాన్సిరాం, వెంకట్రాంరెడ్డి, జయశ్రీ,, లలిత వార్డ్ మెంబర్ దండిగా పాండు మాజీ ఉపసర్పంచ్ బెల్లి నరసింహ, దండిగ నాగరాజు, విజయ్, ఆరోరి లక్ష్మయ్య, దండిగ లక్ష్మయ్య, దండిగ ఉపేందర్, బెల్లి.ఆది తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన నామినేషన్ల పర్వం..

### తొలి రోజే 4 నామినేషన్లు దాఖలు

చండూరు జనవరి 28 (జనంసాక్షి) చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల సందడి మొదలైంది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా బుధవారం రోజు మొత్తం ముగ్గురు అభ్యర్థులు 4 నామినేషన్లను దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు సమర్పించిన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు: ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. 2వ వార్డు: ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ వేశారు. 4వ వార్డు: ఒకే అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో ఒకటి కాంగ్రెస్ పార్టీ తరఫున కాగా, రెండవది జనసేన పార్టీ తరఫున వేయడం గమనార్హం. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని సహాయ జిల్లా ఎన్నికల అథారిటీ మరియు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.




## నామినేషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

**కోదాడ, జనవరి 28( జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు కావడంతో కోదాడ పురపాలక కార్యాలయంలోని కేంద్రాలను ఆర్డీవో సూర్యనారాయణ , డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరు, బందోబస్తు ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభ్యర్థులు, అనుచరుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వాజిద్ తదితరులు ఉన్నారు.

